# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

కడప మంగళవారం 14 నవంబరు 2023




## అన్నమయ్య జిల్లాలో నడిరోడ్డుపై కరంట్ స్థంభాలాట..!

### - ప్రాణాలు పోతున్నా స్పందన నామమాత్రమే..
### - ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు.. కరంట్ తీగలు



**(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)** కొన్ని సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పడి ఉంటాయి. ఇలాంటి సమస్యలు అన్నమయ్య జిల్లాలో కోకొల్లలు. దశాబ్దాలుగా సమస్యలున్నా హామీలకే పరిమితమవుతుండడం విచారకరం. వివిధ ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, విపక్షాలు తీవ్రస్థాయిలో స్పందించినా కొన్ని సమస్యల పరిష్కారంలో దశాబ్దాల తరబడి జాప్యం నెలకొంటూనే ఉంటుంది. అన్నమయ్య జిల్లాలో ఈ కోవలో రోడ్డు మధ్యలోనే కరంట్ స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, రోడ్డుకు అతి తక్కువ ఏత్తులోనే కరంట్ తీగలు వ్రేళాడుతూ ప్రమాదకరంగా ఉన్నా ఎవ్వరూ పట్టించుకోరు. దీంతో తాజాగా జిల్లాలోని రాజంపేట పట్టణం నూనెవారిపల్లెలో రక్షణగోడ లేని విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ షాక్ కొట్టి శ్రీనివాసులు అనే పారిశుధ్య కార్మికుడు దుర్మరణం పాలయ్యారు. జెసిబి డోర్ తీసి దిగే సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ నుండి వెలువడిన కరంట్ షాక్‌తో మృతి చెందిన సంఘటన విద్యుత్తు అధికారులపై తీవ్ర విమర్శలతో పాటు అన్ని వర్గాల ప్రజలను స్థానికంగా కలచివేసింది. జిల్లా వ్యాపితంగా అనేక చోట్ల నడిరోడ్డుకు, జనసంచారానికి సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్స్ ఎలాంటి రక్షణ గోడలు లేకుండా ఉన్నాయి. వర్షాలు కురుస్తున్నప్పుడు ఇలాంటి చోట మరింత ప్రమాదకరంగా పరిస్థితులున్నా పట్టించుకోరు. కరంట్ స్థంబాలను, ట్రాన్స్‌ఫార్మర్లను రోడ్డు చివరకు జరపడమో, ప్రమాదకరంగా లేకుండా మార్పు చేయాలన్న అంశంపై అనేక సందర్భాల్లో వివిధ శాఖల అధికారుల మధ్య సమావేశాలు, సమీక్షలు జరిగినా ఫలితం లేదు. దీంతో అనేకచోట్ల ట్రాఫిక్‌కు ఈ కరంట్ స్తంభాలు సమస్యగా మారుతున్నాయి. డివిజన్, మున్సిపల్ కేంద్రాలకు చెందిన పట్టణాల్లో సైతం జనసంచారం అధికంగా ఉన్న చోటే ఇలాంటి పరిస్థితులున్నా ఎవ్వరికీ పట్టడం లేదు. ఇక కరంట్ తీగలైతే రోడ్డుకు 10 అడుగుల ఎత్తులో కూడా వ్రేళాడుతున్నాయి. ఇలాంటి వాటి విషయంలో స్థానికులు చేస్తున్న విజ్ఞప్తులు చెవిటివాని ముందు శంఖం ఊదిన చందంగా మారుతున్నది తప్పితే ఎలాంటి పురోగతి లేదు. రోడ్డు ప్రక్కనే రక్షణ గోడలు లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లు వల్ల ప్రమాదకర పరిస్థితులు ఉంటాయని విద్యుత్తు శాఖకు తెలియంది కాదు. అయినా వారు పట్టించుకోని కారణంగానే ప్రాణాలు పోయే పరిస్థితులు ఏర్పడుతుండడం విచారకరం. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్స్‌ను, కరంట్ తీగలను, విద్యుత్తు స్థంభాలను రోడ్డు చివరకు జరపడమో షేఫ్టీ ప్లేస్‌లో ఉంచడమో చేయాలన్న ఆలోచన విద్యుత్తు శాఖకు లేదు. ఒకవేళ ఎవడైనా కరంట్ స్థంభాలు విషయం విద్యుత్తు శాఖకు ఫిర్యాదులు చేసినా అవి బుట్ట దాఖలవ్వడం షరామామూలు తంతుగా మారుతున్నట్టు ఆరోపణలున్నాయి. అనేక సందర్భాల్లో కరంట్ స్థంభాలను రోడ్డు చివరకు జరిపేందుకు అవసరమైన అన్ని మెటీరియల్స్ వచ్చినా పూర్తిస్థాయిలో ఈ పనులు ముందుకు సాగని పరిస్థితి ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిని షేఫ్టీ ప్లేస్‌లోకి జరిపిందుకు ఏండ్ల తరబడి సమయం తీసుకుంటుండడంపై సంబంధిత అధికార్లు పలు కారణాలు చెప్పడం షరామామూలు తంతుగా మారుతూ వస్తుంది. ఏది ఏమైనా త్వరితగతిన రోడ్డు మధ్యలోనే ఉన్న కరంట్ స్థంభాలను, రక్షణ గోడలు లేని ట్రాన్స్‌ఫార్మర్స్‌ను, రోడ్డుకి క్రిందుగా వ్రేళాడే కరంట్ తీగల విషయంలో అవసరమైన చర్యలు సంబంధిత అధికార్లు తక్షణం తీసుకోనేందుకు వీలుగా స్పందించాల్సి ఉంది. ఇకపోతే ఇదే రీతిలో టెలీకం స్థంభాలు కూడా జిల్లాలో అనేక చోట్ల రోడ్లను మింగేస్తున్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్యలు తప్పడం లేదు. సంబంధిత అధికార్లు ఈ విషయంలో కూడా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## రోడ్డు ప్రమాదంలో ఇంటర్ విద్యార్థి దుర్మరణం





**మదనపల్లెక్రైం/బి.కొత్తకోట, నవంబర్ 13 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ఇంటర్ విద్యార్థి దుర్మరణం పాలయ్యాడు. ఈ విషాదకర సంఘటన సోమవారం బి.కొత్తకోట మండలంలో జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలిలావున్నాయి. పట్టణంలోని తూర్పు కొత్తపేటకు చెందిన మున్సిపల్ మాజీ ఛైర్మెన్ కొడవలి శివప్రసాద్ రెండవ కుమారుడు కె.నవజీవన్(16) తిరుపతి ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొనదటి సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం స్నేహితులతో కలసి ద్విచక్రవాహనంలో పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌కు వెళ్ళాడు. కొంతసేపు అక్కడ గడిపిన నవజీవన్ ఇంటికి తిరిగి వస్తుండగా హార్సిలీహిల్స్ గంగోత్రి ఘాట్‌లో వాహనం అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న చెట్టును ఢీకొట్టి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నవజీవన్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సమాచారం అందుకొన్న బి.కొత్తకోట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి ఆరా తీశారు. మృతుడు మదనపల్లె మున్సిపల్ మాజీ ఛైర్మెన్ కొడవలి శివప్రసాద్ కుమారునిగా నిర్ధారణ చేసి ఘటనపై బాధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకొన్న మాజీ ఛైర్మెన్ శివప్రసాద్,ఆయన భార్య మాజీ కౌన్సిలర్ కొడవలి వాణిలు ఆసుపత్రికి చేరుకొని కుమారుడి మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. అలాగే మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రజాసంఘాల నాయకులు పెద్దసంఖ్యలో ఆసుపత్రికి చేరుకొని కంటతడి పెట్టారు. దీంతో ఆసుపత్రి ఆవరణం జనాలతో నిండిపోయింది. నవజీవన్ మృతితనో పండగ పూట బాధిత కుటుంబంలో తీరని విషాదం అలుముకొంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు బి.కొత్తకోట ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

**కొడవలికి పలువురు పరామర్శ : -**

విద్యార్థి మృతి చెందిన విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యేలు దొమ్మలపాటి రమేష్, షాజహాన్‌బాసా, తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, తెలుగుయుత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, షమీంఅస్లాం, ఇతర పార్టీల నాయకులు ఆసుపత్రికి చేరుకొని శివప్రసాద్‌ను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. నవజీవన్ మృతదేహాన్ని చూసి కంటతడి పెట్టారు.

## లొంగిపోయిన టీడీపీ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి



**ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 13, ప్రభాతవార్త:** ప్రొద్దుటూరు టీడీపీ ఇన్‌ఛార్జి డా.జీవీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సోమవారం త్రీటౌన్ పోలీసు స్టేషన్‌లో పోలీసుల ఎదుట లొంగిపోయారు. గత నెల 28వ తేదీన ప్రొద్దుటూరు పట్టణం గాంధీరోడ్డులో టీడీపీ తెలుగు యువత అధ్యక్షుడు భరత్‌కుమార్‌రెడ్డి వైసీపీ కార్యకర్త బెనర్జీల మధ్య జరిగిన ఘర్షణ చివరకు కొడవలితో దాడి చేసేంత వరకు వెళ్లింది. అందరూ చూస్తుండగానే భరత్‌కుమార్‌రెడ్డి టెంకాయలు కొట్టే కొడవలితో బెనర్జీపై దాడి చేయడం ఈ కేసులో మూడో నిందితునిగా కుట్ర దారునిగా ప్రొద్దుటూరు టీడీపీ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని పోలీసులు చేర్చడం తెలిసిందే. సంఘటన జరిగిన రోజు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తాను తన స్వగ్రామమైన కోగటం గ్రామంలో ఓ పూజా కార్యక్రమంలో ఉన్నట్లు తనకు దాడికి సంబంధం లేదని తనకు తెలియదని చెప్పారు. కుట్ర పూరితంగా తనపై ఎమ్మెల్యే కేసు పెట్టించారన్నారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, పుత్తా నరసింహారెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకులతో కలిసి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి స్వగృహంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న ప్రొద్దుటూరు ఇన్‌ఛార్జి డీఎస్పీ వంశీధర్‌గౌడ్, సీఐ శ్రీకాంత్, వెంకటరమణ, ఎస్సైలు పెద్దఎత్తున ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఇంటికి వచ్చారు. విలేకరుల సమావేశంలోకి వచ్చిన వీరిని చూసిన టీడీపీ నాయకులు అధికార పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని అరెస్టు చేస్తున్నట్లు డీఎస్పీ తెలపడంతో మొదట ఈ సంఘటనకు కారణమైన బెనర్జీ వ్యవహరించిన తీరు ఓ నర్సును బెనర్జీ బెదిరిస్తున్నట్లు భరత్‌కుమార్‌రెడ్డికి చెప్పడం వల్లే బెనర్జీ భరత్‌కుమార్‌రెడ్డిని తీవ్రంగా దూషించాడని ఇందుకు కారణమైన బెనర్జీ కాల్ లిస్టు తీయాలని ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఈఎస్పీని కోరారు. అలాగే తను ఎవరితో మాట్లాడుతున్నది తన కుటుంబ సభ్యులు ఎవరెవరితో మాట్లాడుతున్న విషయాన్ని సెకండ్లలో సహా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి చెబుతున్నారని కాల్‌లిస్టు ఎలా వారు తీస్తున్నారు. వారిపై కూడా విచారణ చేసి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అరెస్టు చేసిన ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని పోలీసు జీపు ఎక్కిస్తుండగా తానే పోలీసు స్టేషన్‌కు వచ్చి లొంగిపోతానని టీడీపీ నాయకులతో కలిసి పోలీసు స్టేషన్‌కు ర్యాలీగా వెళ్లారు. అనంతరం ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు వైద్య పరీక్షలు నిమిత్తం ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి జడ్జీ ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

## శివాలయంలో దీపావళి నోములు



**రామసముద్రం, నవంబర్ 13 ప్రభాతవార్త :** మండలంలోని బజారువీధిలో వెలిసిన శ్రీవాలీశ్వర స్వామి ఆలయంలో దిగువపేటలోని చంద్రశేఖర్‌స్వామి ఆలయం, చెంబకూరు కాశీశ్వరస్వామి, మూగవాడిలోని పుండరీశ్వరాలయం బలసముద్రంలో వాలీశ్వరస్వామి ఆలయంలో దీపావళి నోములు ఘనంగా నిర్వహించారు. భక్తులకు పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## భక్తులతో కిక్కిరిసిన శివాలయం

**పీలేరు, నవంబరు 13 ప్రభాతవార్త:** స్థానిక పట్టణంలోని శివాలయం వీధిలో వెలసిన శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో దీపావళి పండుగ మరియు అమావాస్య నోములు నోచుకొనుటకు భక్తులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు. వేకువజాము నుంచే ఆలయం భక్తులతో కిక్కిరిసింది. శివుని పవిత్రమైనరోజు సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో వేకుమజాము నుంచే ఆలయంవద్ద కిక్కిరిసిపోయారు. ఆలయ అర్చకులు కుమారస్వామి బందం మరియు కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పూజలు నిర్వహించేందుకు సదుపాయాలు కల్పించారు. అనంతరం అర్చకులు కుమారస్వామి శివయ్యస్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం గౌరీవ్రత నోములు కథ చదివి వినిపించి అనంతరం వారిచే నోములు నోయించారు. భక్తులు గౌరీదేవి వ్రతం కథ విని నోములు నోచుకుని అనంతరం దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఉలిక్కిపడ్డ కడప నగరం

## కడపలో వ్యక్తి దారుణ హత్య

### - ఎల్ఐసీ కార్యాలయ ఆవరణలో ఘటన, - వివాహేతర సంబంధమే కారణం





**కడప క్రైం, నవంబరు 13, ప్రభాతవార్త:** కడప నగరంలోని వన్‌టౌన్ పరిధిలోని ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయ సముదాయంలో ఈనెల 12న దారుణ హత్య జరిగింది. కార్యాలయ సముదాయంలోని ఓ గదిలో ఉదయం 9-10 గంటల మధ్యలో చిట్వేలి భవానీశంకర్(30) అనే వ్యక్తి దారుణంగా హత్యకు గురయ్యాడు. సంఘటనా స్థలంలోనే రక్తపు మడుగులో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. కడప నగరంలోని నిరంజనగర్‌లో చిట్వేలి భవానీ శంకర్ తన భార్య బాబావి, కుమార్తెలతో కలిసి జీవనం సాగించేవాడు. భవానీ శంకర్ 14డివిజన్ వాలంటీర్‌గా, అతని భార్య 13వ డివిజన్ వాలంటీరు. మరో వైపు భవానీ శంకర్ ఎల్ఐసీ డివిజన్ కార్యాలయంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎల్ఐసీ గదిలో ఎల్ఐసీ వారి ఈడీఎంఎస్ డిజిటలైజేషన్ విభాగంలో టీం లీడరుగా ఉన్న అతని స్నేహితుడు ఈ కేసులో ప్రధాన నిందితుడు అయిన జి.మల్లికార్జున వద్ద పార్ట్‌టైం జాబ్ చేసేవాడు. అంతేకాకుండా ఈ విభాగంలో గతంలో భవానీ శంకర్ బాబావి కూడా పని చేసేది. ప్రస్తుతం మల్లికార్జున వద్ద వద్ద భవానీ శంకర్‌తో పాటు శైలజ, మరియు ఈ కేసులో 2వ నిందితుడైన రంజిత్‌కుమార్ పనిచేస్తున్నారు. మల్లికార్జునకు కలసపాడుకు చెందిన తన అక్క కుమార్తె శైలజతో 12 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమార్తె.

**వివాహేతర సంబంధమే ఈ హత్యకు ప్రధాన కారణం**

భవానీ శంకర్‌ను అతని స్నేహితుడు మల్లికార్జున, మరో వ్యక్తి వల్లూరు మండలం పాపాగ్నినగర్‌కు చెందిన రంజిత్‌కుమార్ అనే ఆటో డ్రైవరుతో కలిసి దారుణంగా హత్య చేశాడని పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంఇ. ఈ హత్యకు వివాహేతర సంబంధమే కారణమని తెలుస్తోంది. భవానీ శంకర్ మల్లికార్జున భార్య శైలజతో వివాహేతర సంబంధం కలిగి ఉన్నాడని మల్లికార్జున తెలుసుకున్నాడు. ఈనెల 11వ తేదీ రాత్రి తన భార్య శైలజతో ఈ విషయమై గొడవపడ్డాడు. ఈనెల 12న ఉదయం 7.30 గంటల సమయంలో తన భార్య శైలజతో భవానీ శంకర్‌ను చంపిన తరువాత ఇంట్లోకి అడుగు పెడతానని శబధం చేసి వెళ్లినట్లు సమాచారం. పథకం ప్రకారం భవానీ శంకర్‌ను హత్య చేయాలని రంజిత్‌కుమార్‌తో కలిసి ఆటోలో సీకె దిన్నెకు వెళ్లినట్లు తెలుస్తోంది. అక్కడి నుంచి వైవీ స్ట్రీట్ వెళ్లి కత్తి కొనుగోలు చేసినట్లు సమాచారం. ఎల్ఐసీ కార్యాలయం సముదాయంలోని తన కార్యాలయానికి వచ్చి భవానీ శంకర్‌కు ఫోన్ చేసి అత్యవసరంగా ఆఫీసుకు రావాలని కోరాడు. అతను ఆఫీసుకు రాగానే కత్తితో మెడపై దారుణంగా నరికి హతమార్చాడు. తీవ్ర రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతున్న తరునంలో మెడ, చాతి, వీపు భాగాల్లో నరికి చంపాడు. భవానీ శంకర్ రక్తపుమడుగులో కొట్టుమిట్టాడుతుండడంతో మల్లికార్జున, అతని స్నేహితుడు పరారయ్యారు. సమాచారం తెలుసుకున్న మృతుని భార్య అతని తమ్ముడితో కలిసి మృతదేహం వద్దకు చేరుకొని బోరున విలపించారు.

**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ**

హత్య జరిగిన సంఘటనా స్థలాన్ని కడప డీఎస్పీ ఎస్ఎండీ షరీఫ్ వన్‌టౌన్ సీఐ ఎస్.వీ నాగరాజులు అక్కడికి చేరుకొని హత్య జరిగిన తీరు పరిశీలించారు. మృతుని భార్య బాబావి అతని స్నేహితులతో పాటు బంధువులతో హత్య జరిగిన కారణాలను ఆరా తీశారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. అదే రోజు సాయంత్రం తమ కుటుంబ సభ్యులకు అప్పగించారు. నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుస్తోంది.

## చిన్నచౌకులో యువకుడు దారుణ హత్య

### - భవానీ శంకర్ హత్య మరువకముందే 13 గంటలకే మరో హత్య
### - కారులో మృతదేహాన్ని చిన్నచౌకు పోలీసు స్టేషన్ వద్ద ఉంచి పరారైన నిందితుడు
### - కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న చిన్నచౌకు సీఐ నరసింహారెడ్డి





**కడప క్రైం, నవంబరు 13, ప్రభాతవార్త:** కడప నగరంలో 13 గంటల వ్యవధిలో 2 దారుణ హత్యలు చోటు చేసుకున్నాయి. స్థానిక ఎల్ఐసీ కార్యాలయ సముదాయంలో భవానీ శంకర్ అనే వాలంటీర్‌ను అతని స్నేహితుడు మల్లికార్జున హత్య చేసిన ఘటన మరువక ముందే అప్పుగా ఇచ్చిన డబ్బును అడిగినందుకు కిరణ్‌కుమార్ అనే యువకుడిని మహేంద్ర అనే యువకుడు దారుణంగా హత్య చేసిన ఘటన చిన్నచౌకు పీఎస్ పరిధిలోని వై.జంక్షన్ వద్ద చోటు చేసుకుంది. ఈ హత్యకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. చిన్నచౌకు పరిధిలోని వై.జంక్షన్ నుంచి కేశవరెడ్డి స్కూలు మధ్యలో ఉన్న టీ స్టాల్ వద్ద ఈనెల 12వ తేదీ 9.30 గంటల సమయంలో పి.సాయికిరణ్(25) అనే యువకుడిని పక్కీరుపల్లెకు సమీపంలోని శ్రీనివాసనగర్‌కు చెందిన మహేంద్ర అనే వ్యక్తి కత్తితో కడుపులో పొడిచి దారుణంగా హత్య చేశాడు. ఈ సంఘటన జరిగిన వెంటనే మహేంద్ర తన కారులో సాయికిరణ్‌ను స్థానికుల సహకారంతో నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అయితే అప్పటికే సాయికిరణ్ మృతి చెందినట్లు డాక్టర్లు తెలపడంతో కారులో మృతదేహాన్ని చిన్నచౌకు పీఎస్ పరిధిలో వదిలి పరారయ్యాడు. చిన్నచౌకు సీఐ నరసింహారెడ్డి, స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయియి. ఒంటిమిట్ట మండలం మంటపంపల్లెకు చెందిన ఎసాయికిరణ్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ ఇటీవల మానేశాడు. ఈ నేపథ్యంలో తన ఇంటి నుంచి కడప నగరంలోని ఓ ప్రైవేటు షోరూంలో పనిచేసేవాడు. రాత్రి సమయంలో తిరిగి ఇంటికి వెల్లేవాడు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో చిన్నచౌకు పాత బైనపాస్‌లో ఉన్న ఓ టీస్టాల్ వద్ద సాయికిరణ్‌కు మహేంద్ర అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. 3 నెలల కిందట సాయికిరణ్ నుంచి మహేంద్ర రూ.50వేలు అప్పుగా తీసుకున్నాడు. అప్పు తీసుకునేటప్పుడు రెండు నెలల్లో ఇస్తానని చెప్పి తరువాత ఇవ్వకపోవడంతో సాయికిరణ్ మహేంద్రల మధ్య ఆదివారం మధ్యాహ్నం గొడవ జరిగింది. అయితే మళ్లీ రాత్రి 9 గంటల సమయంలో టీ స్టాల్ వద్ద కలుసుకున్నారు. తన డబ్బుల విషయమై సాయికిరణ్ అడగగా మహేంద్ర కత్తితో పొడిచాడు. స్థానికుల సహకారంతో ఆసుపత్రికి వెల్లే లోపు చనిపోవడంతో కారులో చిన్నచౌకు పీఎస్ పరిధిలో కారుతో పాటు మృతదేహాన్ని వదిలి పరారయ్యాడు. గమనించిన పోలీసులు మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించారు. మృతుని బంధువుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ హత్య కేవలం డబ్బుల లావాదేవీలతో జరిగిందని నిందితుని కోసం గాలిస్తున్నామని ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. కడప నగరంలో కేవలం 13 గంటల వ్యవధిలో 2 హత్యలు చోటు చేసుకోవడంతో కడప నగర ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఎల్ఐసీ కార్యాలయ సమీపంలో భవానీ శంకర్ హత్య మరువక ముందే వై.జంక్షన్ వద్ద ఒంటిమిట్టకు చెందిన సాయికిరణ్ హత్య చేయడంతో ఒక్క సారిగా ప్రజలు భయాందోళనకు గురయ్యారు. దీపావళి పండగ కావడంతో ప్రజలు టపాసులు పేల్చుకుంటూ సంతోషంగా ఉన్న సమయంలో ఒక్క సారిగా ఇలాంటి హత్యలు జరగడంతో కొంత నగర ప్రజలు భయాందోళనకు గురికావడంతో పాటు అసంతృప్తికి లోనయ్యారు. పోలీసుల పనితీరుపై స్థానిక ప్రజలు కొంత అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఎల్ఐసీ కార్యాలయంలో జరిగిన హత్య మరువక ముందే మరో హత్య జరగడంపై ప్రజలు కొంత పెదవి విరుస్తున్నారు. మొదటి హత్య జరిగినప్పటి నుంచి పోలీసులు ఆకతాయిలకు చెడు నడత కలవారిని గుర్తించి అటువంటి వారికి కౌన్సెలింగ్ ఇచ్చి ఉంటే మరో హత్య జరిగి ఉండేదా అని హత్య జరిగిన సంఘటనా స్థలంలో చర్చించుకోవడం గమనార్హం. పోలీసుల పనితీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

## డాక్టర్ అనే పదం వాడే అర్హత ఆర్ఎంపీలకు ఎక్కడిది



**తంబళ్లపల్లె, నవంబరు 13, ప్రభాతవార్త:** మారుమూల ప్రాంతాల్లో ఆర్ఎంపీ (రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీసనర్) మరియు పీఎంపీ (ప్రైవేటు మెడికల్ ప్రాక్టీసనర్)లు తమ పేరు ముందు డాక్టర్ అనే పదం వాడే అర్హత వారికి లేదని ఒక వేళ వాడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తంబళ్లపల్లె సీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య తెలిపారు.

సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపీ మెడికల్ కౌన్సెల్ యాక్ట్ సెక్షన్ 27 ప్రకారం ఎలాంటి మెడికల్ డిగ్రీ లేకుండా అల్లోపతి మెడిసిన్స్ రోగులకు రాసే హక్కు వారికి లేదని వారు ఎలాంటి వైద్యం చేయరాదని దీన్ని ఉల్లంఘిస్తే ఏపీ మెడికల్ యాక్ట్ సెక్షన్ 22 ప్రకారం వారిపై క్రిమినల్ కేసులు పెట్టవచ్చని తెలిపారు. ఆర్ఎంపీ, పీఎంపీలు ప్రిస్క్రిప్షన్ రాసినా మందులు అమ్మినా వారిపై ఔషధ నియంత్రణ శాఖ చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ విషయమై ఎంసీఐ రిజిస్ట్రార్ మరియు జిల్లా వైద్యాధికారుల నుంచి ఆదేశాలు అందాయని తెలిపారు. వారి ఆదేశాల మేరకు సీహెచ్‌సీ పరిధిలో ఆర్ఎంపీ, పీఎంపీలు నిర్వహించే వైద్యశాలల నిర్వహణపై కూలంకశంగా సర్వే నిర్వహించి నివేదికలను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు.

## మల్లయ్యకొండలో మహిళలు కేదారేశ్వరి నోములు



**తంబళ్లపల్లె, నవంబరు 13, ప్రభాతవార్త:** తంబళ్లపల్లె మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్యకొండ శివాలయంలో మొదటి కార్తీక సోమవారం సందర్భంగా మహిళలు కేదారేశ్వరి దేవికి నోములు నోచుకున్నారు.

ఉదయం మల్లయ్యకొండకు కార్తీక సోమవారం సందర్భంగా భక్తులు పోటెత్తి తమ ముక్కులు చెల్లించుకున్నారు.

ఈ సందర్భంగా మల్లయ్యకొండ శివనామ స్మరణతో మూరుమోగింది. అదే విధంగా గౌరీ మాత ఆలయం, వెలుగు మల్లమ్మ ఆలయాలలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు కొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, ఈవో రమణ ఆధ్వర్యంలో తాగునీరు, భోజన వసతి ఏర్పాటు చేశారు. మదనపల్లి 1వ డిపో మేనేజర్ మల్లయ్యకొండ భక్తుల సౌకర్యార్థం మూడు బస్సులతో ప్రయాణికులను తరలించడం విశేషం.

## మదనపల్లెలో పెరిగిన టమోటా ధరలు

## కిలో టమోటా రూ 36



**మదనపల్లె, నవంబర్ 13 ప్రభాతవార్త :** మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డులో టమోటా ధరలు గత నాలుగు రోజులుగా పెరిగాయి. సోమవారం మార్కెట్‌యార్డులో ఒకటవ రకం టమోటా కిలో రూ.36లు ధర పలికింది. రెండవరకం కిలో రూ.26లు ధర పలికింది. ఇన్నాళ్ళు ధరలు లేక నష్టాలు చవిచూసిన రైతాంగానికి గత వారం రోజులుగా ధరలు పెరగడంతో రైతులు కాస్త ఊరట చెందుతున్నారు. భయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ ఉండడం వల్లే ధరలు పెరిగాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. మార్కెట్‌యార్డుకు సాధారణంగా టమోటాలు 500నుంచి 600 మెట్రిల్ టన్నుల వరకు వచ్చేవి. అలాంటివి ప్రస్తుతం మార్కెట్‌కు 173మెట్రిక్ టన్నులు మాత్రమే రావడం వల్ల టమోటాకు డిమాండ్ వచ్చిందంటూ పలువురు చెబుతున్నారు. ఇంకా ధరలు పెరిగే అవకాశం ఉందని వ్యాపారస్తులు చెబుతున్నారు. టమోటా మార్కెట్‌యార్డు వ్యాపారా లావాదేవీలకు రాష్ట్రంలోనే పేరు పొందింది. ఇక్కడ నుంచి టమోటాలు తమిళనాడు, ఒడిస్సా, కర్నాటక, తెలంగాణ, మహారాష్ట్రలతో పాటు ప్రధాన నగరాలకు ఎగుమతి అవుతాయి. మదనపల్లె రెవెన్యూ డివిజన్‌లో రైతులు టమోటాను జీవనాధారపంటగా సాగు చేస్తారు.

## చర్చిలకే అనుమతులా... దేవాలయాలకు లేదా

**బద్వేలు అర్బన్, నవంబర్11 ప్రభాతవార్త :** మన దేశంలో 80శాతం పైగా హిందువులు ఉన్నప ్పటికీ హిందు దేవాలయాలు నిర్మించుకోలేని దుస్థితిలో ఉన్నామని ఆర్ఎస్ఎస్ నాయకులు రామకోటిరాజు, నాగేంద్రప్ర సాద్, రాజశేఖర్‌రెడ్డిలతో పాటు ఎన్. పెంచలరెడ్డి పలువురు ఆర్ఎస్ఎస్ నాయకులు, స్థానిక ప్రజలు ఆవేద`న వ్యక్తం చేశారు. బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని భాకరాపేట సిద్దవటం రోడ్డులో 500ల ఇల్లు ఉన్న జగనన్న కాలనీలో శ్రీరామచంద్రుని తాత్కాలిక ఆలయం ఏర్పాటు చేసుకుని గత కొన్ని రోజులుగా అక్కడ నివాసం ఉంటున్న కొందరు ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటున్నారు. అయితే ఈగుడికి అనుమతులు లేవంటూ రెవెన్యూ సిబ్బంది దానిని సమాచారం ఇవ్వకుండానే కూల్చేశారని స్థానిక ప్రజలు పలువురు వాపోయారు. అలాగే ఇక్కడ 10 సెంట్ల స్థలంలో చర్చి ఉందని, పెద్దకొండను సైతం ఆక్రమించి వారు శిలువలు ఏర్పాటు చేస్తున్నా రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తూ తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని వాపోయారు. వారికో న్యాయం, మాకో న్యాయమా అంటూ ఆర్ఎస్ఎ ఎస్ నాయకులు ప్రశ్నించారు. పట్టణంలో మున్సిపాలిటీ అనుమతులు లేకుండా దాదాపు 100 చర్చిల నిర్మాణం జరుగుతోందని వీటిపై లేని ఆంక్షలు ఒకహిందు దేవాలయాన్ని నిర్మిస్తే వాటిని తొలగించడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రామాలయం నిర్మాణానికి సహకరించాలని స్థానికులు కోరారు.

## నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

**చిట్వేలి, నవంబరు 13 ప్రభాతవార్త :** విద్యుత్ సమస్యల పరిష్కార నిమిత్తం రాజంపేట డివిజన్ ఆఫీస్ కేంద్రంగా మంగళవారం ఉదయం 11.30 గంటల నుంచి 1.30 గంటల వరకు విశ్రాంత జడ్జి శ్రీనివాస ఆంజనేయమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమం ఉంటుందని చిట్వేలి విద్యుత్ ఎఇ చలపతి సోమవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. చిట్వేలితో పాటు రాజంపేట డివిజన్ పరిధిలోని మండల ప్రజలందరూ ఈ విద్యుత్ అదాలత్ కార్యక్రమానికి హాజరై తమ విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఎఇ చలపతి వివరించారు.

## తంబళ్లపల్లెలో ఘనంగా దీపావళి వేడుకలు

**తంబళ్లపల్లె, నవంబరు 13, ప్రభాతవార్త:** తంబళ్లపల్లె మండలంలో ఆదివారం నరక చతుర్థి దీపావళి పండగ వేడుకలు స్థానిక ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు నూతన వస్త్రాల ధరించి తమ పిల్లా పాలపతో బాణా సంచా కాల్చి ఆనందంగా పండగ జరుపుకున్నారు. అదే విధంగా కోసువారిపల్లె ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం, కుక్కరాజుపల్లి లక్ష్మీనరసింహ స్వామి ఆలయాల్లో ప్రత్యేక దీపాలంకరణతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఒంటిమిట్ట ప్రాంతానికి సాగునీరు త్రాగునీరు అందించాలి



**ఒంటిమిట్ట నవంబర్13ప్రబాతవార్త:** వెంటనే ఒంటిమిట్ట ప్రాంతానికి సాగునీరు త్రాగునీరు అందించాలని రాజంపేట టిడిపి పార్లమెంట్ ఆద్యక్షుడుచమర్తి జగన్‌మెహన్‌రాజు తెలిపారు. మండలపరిదిలోని సోమశిల ప్రాజెక్టు ముంపు ప్రాంతమైన కుడుమలూరు గ్రామంవద్ద ఉన్న ఒంటిమిట్ట శ్రీరామఎత్తి పోతల పంపింగ్ హౌ స్ ప్రాంతాన్ని ఆయన మండల సీనియర్‌నాయకులు కొమరా వెంకటనరసయ్య తోకలిసి పరిశీ లించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంప్రభుత్వ హయాంలో34 కోట్లతో చేపట్టిన శ్రీరామ ఎత్తి పోతల పథకం నేడు రాజంపేట ఎమ్మెల్యే ఉదాసీనత వైఖరి వలన నిరుపయెగంగా మూలపడ్డదని ఆయన విమర్శించారు. మండలంలోదాదాపు 4వేల ఎకరాలకు సాగునీరు అందించే ఈ పథకం నిరుపయుగం కారణంగా సుమారు15 గ్రామాలలో బోర్లలో నీరు ఆడుగంటిపోయిందని 600 ఆడుగుల బోర్‌లు వేస్తేగాని నీరు ఆందనిపరిస్దితి ఉందన్నారు. ఆదికారులు ఈ పథకం పునరుద్దరణకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నరు. కంటి తుడుపు చర్యగా ఒక మెటరుతో చెరువుకు రెండు రోజులపాటు పైపుల ద్వారా నీరు ఆందించి ఆ తర్వాత పైపులు పగిలిపోవడంతో ఈ పథకం మరోసారి మూలన పడిందని ఆయన తెలిపారు. ఆదికారులు నిర్లక్ష్యం వీడి మెటర్లను పూర్తి స్దాయిలోవినియెగించి చెరువుకు నీరు ఆందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు శివారెడ్డి, బాలకృష్ణ, శరత్‌రెడ్డి, మదుసూదన్ శ్రీనివాసులరెడ్డి, షాహూషేన్, బాండారు బలాయ్య, సతీష్‌రాజు, పోలి శివకుమార్, నాగేంద్రా , తులసి, వెంకటేష్‌యాదవ్ తదితరులుపాల్గోన్నరు.,

## మండల యుటిఎఫ్ ఆద్యక్షుడుగా గోపినాద్


**ఒంటిమిట్టనవంబర్13ప్రబాతవార్త:** మండల యుటిఎఫ్ ఆద్యక్షుడుగా జి. గోపినాద్‌ఎన్నికయ్యారు. సోమవారం కడపలోని యుటిఎఫ్ భవన్‌లో మండల ఆద వ్యక్షుడు గోపినాద్ ఆద్వర్యంలో మండల యుటిఎఫ్‌శాఖ కార్య వర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల కమిటిని ఎన్నుకున్నారు. మండల ఆద్యక్షడుగా గోపినాద్, గౌరవాద్యక్షడుగా తిరుపాలయ్య, సహద్యక్షలుగా సూర్యప్రకాష్, సిడిపి ప్రత్యూష్య, ప్రదాన కార్యదర్శిగా శివరామకృష్ణంరాజు, ట్రెజరర్‌గా వెంకటసుబ్బరాయుడు, గంగన్న, గ్రేస్‌ప్రమీల, లక్ష్మీదేవి, బ్రహ్మ య్య సురేష్‌కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ కార్య క్రమంలో పలువురు యుటిఎఫ్‌నాయకులు పాల్గోన్నరు.

## చనిపోయాక సంప్రదాయాలు ఎందుకు



**జమ్మలమడుగు, నవంబరు 13, ప్రభాతవార్త:** స్థానిక జమ్మలమడుగు, మోరగుడి దగ్గర చలంగారివీధిలో గుద్దేటి యానాది(78) అనే వృద్దుడు అనారోగ్యంతో చనిపోవడంతో అంతిమ సంస్కారాలు చేయడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఛైర్మన్ మోరె లక్ష్మణ్‌రావును సంప్రదించగా వారు వెంటనే స్పందించి సోమవారం ససాయంత్రం 4.30 గంటలకు హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయాల ప్రకారం అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఛైర్మన్ లక్ష్మణ్‌రావు, భార్గవ సాయి, రాజశేఖర్, సుమన్‌బాబు, సుబహాన్, శ్రీరాం తదితరులకు పలువురు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ మా శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్దులకు సహాయం చేయదలచిన దాతలు 9000879801, 8297253484 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## వాతావరణ పరిస్థితుల్లో మార్పుల ప్రభావంపై ఐదు రోజుల శిక్షణకు వెళ్తున్న ఏవో



జమ్మలమడుగు, నవంబరు 13, ప్రభాతవార్త: ముద్దనూరు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి వాతావరణ పరిస్థితుల్లో మార్పుల ప్రభావంపై ఐదు రోజుల శిక్షణకు వెళ్తున్న ఆయన తెలిపారు. ఈనెల 14 నుంచి 18వ తేదీ వరకు హైదరాబాదులోని రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విస్తరణ విద్యా సంస్థలో వాతావరణ మార్పుల చిరునామాలో విస్తరణ పద్దతులు గురించి శిక్షణ పొంది పలు అంశాలను నేర్చుకొని రావడానికి వెళ్తున్నారన్నారు.

## రెండు స్కూటర్‌లు ఢీ: ఇద్దరికి గాయాలు

ఒంటిమిట్టనవంబర్13ప్రబాతవార్త:మండల సమీపంలోవున్న పెట్రోల్ బంకు వద్ద జరిగి న ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలాయ్యాయి. రాజ ంపేటనుంచి కడప వైపుకు వెలుతున్న బార్యభర్తల స్కూటర ్ను ఎదురుగా వస్తున్న స్కూటర్ ఢీ కోనింది. ఈ సంఘటనలో బార్య భక్తులకు గాయాలయ్యాయి. ఎదురుగా వచ్చి ఢీ కోట్టి న స్కూటరిస్టు వెళ్లి పోయారు. దీంతో పెట్రోల్ బంకు సిబ్బంది వచ్చి 108కు సమాచార ం ఇచ్చరు. దీంతో వారిని వైద్య ం కోసంకడప రిమ్స్‌కు తరలించారు.

## భక్తిశ్రద్ధలతో దస్తగిరి స్వామి గార్మీ పండగ



జమ్మలమడుగు, నవంబరు 13, ప్రభాతవార్త: దస్తగిరి స్వామి గార్మీ పండగ సందర్భంగా సోమవారం రాత్రి 7 గంటలకు పట్టణంలోని మిఠాయిగిరివీధిలో ఉన్న పురాతన దస్తగిరి స్వామి దర్గాలో మిఠాయిగిరి వీధికి చెందిన ముస్లిం పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులందరూ కలిసి కట్టుగా దస్తగిరి స్వామి పెద్ద జెండాలను పట్టణంలోని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామి గార్మీ పండగ నిర్వహించారు. ఈ గార్మీ పండగలో జామియా మసీదు పీఠాధిపపతి సయ్యద్ షా అహ్మద్ పాషాఖాద్రి మరియు గురువులు సయ్యద్ గౌస్ పాషా ఖాద్రి మోసిన్ పాషాఖాద్రిలు పాల్గొన్నారు. గార్మీ పండగలో దాదాపు 2వేల మందికి ఎపైగా భక్తులకు దర్గా కమిటీ వారు అన్నదానం ఎనిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురువులు గౌస్ పాషా ఖాద్రి, మోసిన్ పాషా ఖాద్రి, వేలాది సంఖ్యలో ముస్లిం సోదర సోదరీమణులు వందలాది సంఖ్యలో పాల్గొన్నారు.

## నూరుల్లా మొబైల్స్ ప్రారంభం

**రాయచోటి రూరల్, నవంబరు 13, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని ట్రంక్ రోడ్డు సుబేదార్ నుంచి పక్కన సోమవారం ఉదయం నూరుల్లా మొబైల్స్ సేల్స్ అండ్ సర్వీస్ యజమాని ఆహ్వానం మేరకు జిన్నా సేవా సంస్థ వ్యవస్థాపకుడు, వైసీపీ నాయకుడు జిన్నా షరీఫ్, ముస్లిం మత గురువు ప్రభుత్వ సర్కాజీ షర్ఫుద్దీన్ సాహెబ్ సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ నాణ్యమైన మొబైల్స్ విక్రయించి కస్టమర్ల మన్ననలు పొందాలని కోరారు. నూరుల్లా మొబైల్స్ సేల్స్ మరియు సర్వీస్ వ్యాపార రంగంలో దినదినాభివృద్ధి చెందాలనీ షరీఫ్ ఫర్భుద్దీన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోజిన్నా ఆరీఫ్, అజీజుల్లా, అబ్దుల్, ఇమ్రాన్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం..



**రాయచోటి రూరల్, నవంబరు 13, ప్రభాతవార్త:** హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు వ్యవస్థాపకుడు వెంకటరమణ, గౌరవ సలహాదారుడు శశిధర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో దాదాపు 50 మంది రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సంతోష్, ప్రదీప్, భూపేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తఫా మజీద్‌వీధిలో రూ.30లక్షలతో సీసీ రోడ్లకు భూమి పూజ



**రాయచోటి రూరల్, నవంబరు 13, ప్రభాతవార్త:** రాయచోటిమున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో గల ముస్తఫా మసీదు వీధిలో రూ.30లక్షలతో చేపడుతున్న సిమెంటు రోడ్డు పనులకు సోమవారం వార్డు కౌన్సిలర్ డా.పి.మదన్‌మోహన్‌రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులోని పలు వీధుల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సింగపూర్ టౌన్‌సిప్, జీవో కాలనీ, దర్గా వీధిలో ఉండే పలు సమస్యల గురంచి మహిళలు ఆయనకు వివరించారు. అలాగే దర్గా వీధిలో రూ.20లక్షల వ్యయంతో రాబోయే రోజుల్లో సీసీ రోడ్లు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టరు సుదర్శన్, పీడీ కత్తి వెంకటరామిరెడ్డి, నాగేశ్వర, ముత్యాల దేవి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిశాలలో దీపావళి ప్రత్యేక పూజలు

బద్వేలు అర్బన్, నవంబర్13 ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో దీపావళి పండుగను పురస్కరించుకుని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజుతో పాటు పలువురి కమిటిసభ్యుల ఆధ్వర్యంలో వాసవిమాత అమ్మవారికి వివిధ రకాల విశేష పూజలు నిర్వహించారు. అనంతరం నరకాసుర సంహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. శాశ్వత ఉభయదాతలకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంకాలం ధనలక్ష్మి పూజ కార్యక్రమాన్ని కన్నుల పండువుగా నిర్వహించారు. పలువురు భక్తులు, వాసవిమాతను దర్శింఇంచుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవితో పాటు ఆర్యవైశ్య వర్తక సంఘం మహిళా మండలి సభ్యురాలు పాల్గొన్నారు.


## లాభార్జనే లక్ష్యంగా టపాసుల వ్యాపారం

**చిట్వేలి, నవంబరు 13 ప్రభాతవార్త** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ రోజున చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రతిఒక్కరూ తమ గుమ్మం ముందు దీపాలతో పాటు టపాసులను కాల్చడం ఆనవాయితి. పిల్లలు ఉన్న ఇంటిలో ఇక చెప్పాల్సిన అవసరం లేదు. కాగా పెట్టిన పెట్టుబడికి నాలుగింతలు ఆదాయం నాలుగు రోజుల్లో పొందాలన్న లక్ష్యంతో, లాభార్జనే ధ్యేయంగా అధికారులకు చేతులు తడిపి అనుమతులు తెచ్చుకుని తమ వ్యాపారాన్ని నాలుగురోజుల పాటు ఎలాంటి అడ్డంకులు లేకుండా కొనసాగిస్తున్నారు టపాసులు వ్యాపారులు. కొనుగోలు చేసినా, అమ్ముతున్నా టపాసులకు ఎలాంటి రసీదులు ఇవ్వక చిత్తు పేపర్‌పై బిల్లులు వేస్తూ వేలకు వేలు ముక్కుపిండి వసూలు చేస్తున్నారు టపాసుల వ్యాపారులు. కొనలేక కొందరు పిల్లల మారాంతో ఏమి చేయలేక మరికొందరు టపాసులను కొనుగోలు చేస్తున్నారు. అనుమతులు ఇవ్వడమే తప్ప ధరలు నియంత్రణలో మా ప్రమేయం లేదంటూ అధికారులు నిమ్మకుంటున్నారన్న విమర్శలు చిట్వేలి మండల వ్యాప్తంగా వినపడుతున్నాయి. కాగా మిగిలిన టపాసులను ఏం చేస్తున్నారు? ఎక్కడ దాస్తున్నారు? పరిసర ప్రాంతాలవారికి భద్రత ఉందా? అన్న ప్రశ్నలు అధికారుల్లో లేకపోవడం వారికి అందుతున్న ముడుపులే కారణం అన్న మాటలు ప్రజల్లో జోరుగా వినపడుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి అందరికీ అవసరమైన టపాసుల ధరలను పట్టికరూపంలో పొందుపరిచి అమ్మేవిధంగా తగుచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అవధానాలకు సజీవ సాక్షం సీవీ సుబ్బన్న

**కడప వైద్యవిభాగం, నవంబరు 13, ప్రభాతవార్త:** ప్రొద్దుటూరుకు చెందిన శతవధాని కడప వెంకటసుబ్బన్న అవధానాలకు సజీవ సాక్ష్యమని ప్రముఖ సాహితీవేత్త విద్వాన్ గానుగపెంట హనుమంతరావు నివాళులర్పించారు. ఆదివారం మహాకవయిత్రి మొల్ల సాహితీపీఠం కార్యాలయంలోసీవీ సుబ్బన్న జయంతి సభను నిర్వహించారు. తదనంతరం హనుమంతరావు మాట్లాడుతూ అద్భుతమైన ప్రతిభకు అనన్య సామాన్యమైన పాండిత్యానికి అసాధారణ అభ్యాసానికి సీవవీ సఉబ్బన్న నిలువెత్తు నిదర్శనమన్నారు. సుబ్బన్న వెయ్యికి పైగా అష్టావధాన, శతావధానాలు పండితర పామర జనరంజకంగా దేశ విదేశాల్లో నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో మొల్ల సాహితీపీఠం సభ్యులు అంకాలస్వామి, వెంకట సుబ్బయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్దుడు మృతి



**కడప క్రైం, నవంబరు 13, ప్రభాతవార్త:** కడప నగర శివార్లలోని పోలీసు శిక్షణా కేంద్రం సమీపంలో కడప-రాజంపేట రహదారిలో ఆర్టీసీ బస్సు స్కూటీని ఢీకొనడంతో సిద్దవటం మండలం ఎస్.రాజంపేటకు చెందిన ఎన్.బాలసుబ్బయ్య(62) అనే వృద్దుడు మృతి చెందాడు. ఈ సంఘటన ఆదివారం బాల సుబ్బయ్య తన ద్విచక్ర వాహనంలో కడపకు వెళ్లి తిరిగి వస్తుండగా ఎదురుగా రాజంపేటకు చెందిన ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. బాల సుబ్బయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని రిమ్స్ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా దీపావళి వేడుకలు

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 13 ప్రభాతవార్త రైల్వేకోడూరు మండలంలో ఘనంగా దీపావళి పండుగ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయిలు స్థానిక వైసిపి కార్యాలయంలో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా రైల్వేకోడూరు పట్టణంలో దీపావళి వేడుకలను అత్యంత వైభవోపేతంగా జరుపుకుని సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ముఖ్యంగా రైల్వేకోడూరు మండలంలో దుష్ట శిక్షణ - శిష్టరక్షణలకు ప్రత్యేకంగా ఈ వేడుకలను జరుపుకుంటున్నట్లు ఆయన అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అంతా మంచే జరగాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, గోపి, దార్ల చంద్రశేఖర్, దొంతిరెడ్డి రాజారెడ్డి, రమణారెడ్డిలతో పాటు వైఎస్ కరిముల్లా, కొప్పల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనసేన - తెలుగుదేశం సంయుక్త నియోజకవర్గస్థాయి సమావేశాలు



**రాజంపేట అర్బన్, నవంబరు 13 ప్రభాతవార్త** జనసేన - తెలుగుదేశంపార్టీ మధ్య సమన్వయంతో నియోజకవర్గస్థాయి సమావేశాల ఏర్పాటుకు జనసేన అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఈనెల 14 నుంచి ఉమ్మడి కార్యాచరణతో నియోజక వర్గస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని పార్టీ రాజకీయ కార్యదర్శి సి.హరిప్రసాద్ సోమవారం ఆదేశించారు. ఈ మేరకు నియోజకవర్గాలకు బాద్యులను నియమించారు. రాజంపేటకు అతికారి దినేష్ నియమింపబడ్డారు. అలాగే బద్వేల్‌కు బి.రమేష్, ప్రొద్దుటూరుకు పత్తి శివకళ్యాణ్‌రెడ్డి, కమలాపురం ఇందిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, జమ్మలమడుగు - అల్లం సూర్యనారాయణ, పులివెందుల - బి.హరీష్, రాయచోటి - ఎం.మహ్మద్ అలీపఠాన్, కడప సుంకర శ్రీనివాస్, రైల్వేకోడూరు - డాక్టర్ బి.వెంకటసుబ్బయ్య, మైదుకూరు - పి.మల్లోత్రలు నియమితులయ్యారు. వీరంతా క్షేత్రస్థాయిలో నియోజకవర్గస్థాయిలో జరిగే ఆత్మీయ సమావేశాల్లో పాల్గొనడం ద్వారా పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తారు. 17వ తేదీ నుంచి నియోజకవర్గస్థాయిలో ఇంటింటి కార్యక్రమం, భవిష్యత్‌కు గ్యారంటీ, ఓటరు జాబితా తదితర కార్యక్రమాలను విజయవంతం చేసేలా అదిష్టానం సూచించింది.

## మాదిగల సామాజిక న్యాయ మహాసభ



**కడప వైద్యవిభాగం, నవంబరు 13, ప్రభాతవార్త:** ఇంటలెక్చువల్ ఫోరం ఫర్ మాదిగాస్ దశాబ్దంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా డిసెంబరు 7న మాదిగల సామాజిక న్యాయ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం బాపిరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు కొట్టం మనోహర్ తెలిపారు. సోమవారం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. మహాసభ పోస్టరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలోని అనుమోలు గార్డెన్స్‌లో మహాసభ ఉంటుందని తెలిపారు. షెడ్యూల్ ఽకులాల్లో అత్యధికంగా ఉన్న మాదిగలకు వచ్చే ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల్లో సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఆర్.ఎన్.రాజా, స్వామినాథం, గురప్ప, సుబ్బారావు, బాబు, గంగులయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షణలేని ట్రాన్స్‌ఫార్మర్‌లు



**రాజంపేట అర్బన్, నవంబరు 13 ప్రభాతవార్త :** రోడ్లపక్కనే ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేస్తున్నారు. వాటి రక్షణకు కంచెలు ఏర్పాటు చేయడంలేదు. ఫలితంగా రక్షణలేని ట్రాన్స్‌ఫార్మర్‌లతో అమాయక ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. తాజాగా రాజంపేట పట్టణంలో దీపావళి పండుగనాడు ఓ పారిశుద్ధ్య కార్మికున్ని రక్షణలేని ట్రాన్స్‌ఫార్మర్ బలిగొంది. విధి నిర్వహణలో భాగంగా తల్లికి చేదోడువాదోడుగా ఉంటూ వెంట వెళ్లిన చేవూరు శ్రీనివాసులు అక్కడికక్కడే మృతిచెందిన విషాదకర సంఘటన చోటు చేసుకుంది. చెత్తవాహనం వెనుకనే ఉన్న శ్రీను ట్రాన్స్‌పార్మర్ వద్ద విద్యుత్తుషాక్‌కు గురై దుర్మరణం చెందాడు. క్షణాల్లో ఈ సంఘటన జరిగిపోయింది. ఇలాంటి ప్రమాదకరమైన ట్రాన్స్‌పార్మర్‌లు రాజంపేట ప్రాంతంలో కోకొల్లలుగా ఉన్నాయి. చిన్నపిల్లలు కొలిమివీధి అంగన్వాడి కేంద్రం వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె లేదు. పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు. అలాగే చౌడేశ్వరమ్మ ఆలయం పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. పక్కనే చికెన్ దుకాణం కూడా ఉంది. దీనికితోడు రద్దీగా ఉండే దారిలోనే ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. సమీపంలోనే ఓ పాఠశాల కూడా ఉంది. ఇలాంటి కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్‌లు ఉస్మాన్‌నగర్‌తో పాటు పలు వీధుల్లో ఉన్నాయి. కోట్ల రూపాయలు విద్యుత్తు ఛార్జిలను ముక్కుపిండి వసూలు చేస్తున్న డిస్కం సంస్థలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడకుండా వెంటనే ప్రతి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కంచె ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.





## బుద్దిని కొండలో వైభవంగా దీపావళి వేడుకలు



**మదనపల్లె, నవంబర్ 13 ప్రభాతవార్త :** మదనపల్లె రూరల్ మండలం అంకిశెట్టిపల్లె వద్ద ఉన్న బుద్దిని కొండపై దీపావళి వేడుకలు రెండు రోజులు పాటు ఘనంగా జరిగాయి. బుద్ధ అంబేద్కర్ సమాజ్‌ఫౌండర్ ట్రస్టి ఉపాసక పిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. గౌతం బుద్దుని విగ్రహం ముందు 108 దీపాలు వెలిగించి వివిధ పుష్పాలతో అలంకరించారు. అనంతరం బాణసంచా పేల్చి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వేషం, క్రోదం, స్వార్థం, ఈర్ష, ప్రతికారం అనే పంచనీచాలకు దూరం చేసి ప్రేమ, ఆప్యాయత, గౌరవం, త్యాగం, నిబద్దత అనే పంచ శీలాల వైపు ప్రజలను నడిపించడమే బుద్దిని మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాట్ల బయన్న, ముత్యాల మోహన్, నీరుగట్టురమణ, మలారి గిరిబాబు, రెడ్డప్ప, రవిశంకర్, మనోహర్, జనార్ధన్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాల ఏకరులకు బీసీ-ఏ గుర్తింపుపై సిఎంకు కృతజ్ఞతలు



**మదనపల్లె, నవంబర్ 13 ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా పాల ఏకరి, ఏకీల, వ్యాకుల, ఏకిరి నాయునివారు పాలేగారు, తలగరి, కావలి కులాలను బిసి-ఏ జాబితాలో గుర్తించడంపై సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాల ఏకరి రాష్ట్ర నాయకులు వైఎస్ఆర్‌సిపి యువనాయకులు జన్నే శేషాచలపతి నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పాలకేకరి, ఉపకులాలను బిసి-ఏ జాబితాలోకి చేర్చడం జరిగిందన్నారు. దీంతో తమ కులంలో ఎందరో పేద విద్యార్థులు ఉన్నత చదువులు, ప్రభుత్వ ఉద్యోగాలు పొందేందుకు దోహదపడిందన్నారు. రాయలసీమలోనే పాల ఏకరులను బిసిఏలుగా గుర్తించి మిగిలిన వారిని ఉపేక్షించడంపై రాష్ట్రవ్యాప్తంగా నిరాశ ఉండేదన్నారు. ఈ విషయంపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెలితే ఆయన సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలసి విన్నవించుకునేందుకు అవకాశం కల్పించారు. దీంతో స్పందించిన సిఎం ఈనెల 10న బిసికులాలకు సంబంధించిన 21ప్రాంతాల వారికి అసమానతను తొలగిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఒకే రిజర్వేషన్‌ను అమలు చేసేందుకు విడుదల చేసిన జిఓఎంఎస్ 25లో పాల ఏకరి ఉపకులాలను రాష్ట్రవ్యాప్తంగా బిసి-ఏలుగా పరిగణించాలన్నారు. దీంతో పాల ఏకరులు అందరూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషా, పాల ఏకరుల కార్పోరేషన్ ఛైర్మెన్ ఎంబి కుమారరాజాలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామీణ రోడ్లుకు మహార్ధశ



**రామసముద్రం, నవంబర్ 13 ప్రభాతవార్త :** మండలంలోని పెద్దకుర్వల్లె గ్రామ పంచాయితీకి చెందిన తలారీ పెద్దపల్లె, దిగవపల్లె రోడ్లుకు మహార్ధశ కలిగింది. ఈ పంచాయితీ రోడ్డుకు రూ.90లక్షలు మంజూరు అయినట్లు గ్రామ సర్పంచ్ రెడ్డప్పనాయుడు తెలిపారు. ఈ రోడ్లుకు కృషి చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాలకు కృతజ్ఞతలు తెలిపారు. తిరుమలరెడ్డిపల్లె రోడ్డు నుంచి గ్రామానికి వెళ్ళే దారి అధ్వాన్నంగా ఉండడంతనో అనేక ఏళ్ళుగా రైతులు, ప్రజలు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడేవారు.ఇప్పుడు గ్రామీణ రోడ్లకు నిధులు వచ్చి పనులు ప్రారంభించడంతో పలువురు సంతోషిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డప్పనాయుడు, ఎంపిటిసి రెడ్డప్ప, ఉపసర్పంచ్ దొరబాబు, మైనార్టీ నాయకులు సర్దార్‌బాషా, హరి, గంగాధర్, మోహన్‌రెడ్డి, శివారెడ్డి, మోహన్‌రెడ్డిగ్రామస్థులు పాల్గొన్నారు.

## భర్తతో గొడవ పడి భార్య ఆత్మహత్య



**రామసముద్రం, నవంబర్ 13 ప్రభాతవార్త :** మండలంలోని నడింపల్లె పంచాయితీ నల్లప్పగారిపల్లె గ్రామానికి చెందిన వాళీశ్వర భార్య రమాదేవి సోమవారం ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల కథనం మేరకు మండలంలోని నల్లప్పగారిపల్లెకు చెదిన రమాదేవి భర్తతో గొడవపడి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబీకులు బాధితురాలిని చికిత్సల కోసం 108లో మదనపల్లెకు తరలించగా మృతి చెందింది. పోలీసులు కేసు నమోదుచేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

## సిపిఐ నాయకులు ఆకస్మిక మృతి



**బి.కొత్తకోట, నవంబర్ 13 ప్రభాతవార్త :** పట్టణంలోని సిపిఐ నాయకులు ఆదివారం ఆకస్మికంగా మృతి చెందాడు. సిపిఐ నాయకులు ఎస్.షంషుద్దిన్(55) ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో పండగ పూట మండలంలో విషాదచాయలు అలముకున్నాయి. సోమవారం ఆ పార్టీ సమితి సభ్యులు క్రిష్ణప్ప, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, నియోజకవర్గ కార్యదర్శి మనోహర్‌రెడ్డి, సీనియర్ నాయకులు బషీర్‌ఖాన్, షమీముల్లాలు, మండల నాయకులు రఘునాథ్, అష్రఫ్, వేణుగోపాల్‌రెడ్డి, సలీంబాష, తంబయ్యశెట్టి ఆయన బౌతికాయాన్ని సందర్శించి ఎర్రజెండాను కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీకి చేసిన సేవలు గుర్తిండిపోతాయన్నారు. తన భార్య ఆరోగ్యం సరిలేక మృతి చెందిందని ఇప్పుడు షంషుద్దీన్ కూడా మృతి చెందడం దురదృష్టకరమన్నారు. ఇతనికి కుమార్తె, కుమారుడు కలరు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటియుసి నాయకులు గంగులప్ప, నారాయణస్వామి, వల్లిసాబ్, రామానుజులు, గంగాద్రి, నరసింహులు, బాబాజాన్, మంజునాథ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

**దువ్వూరు, నవంబరు 13, ప్రభాతవార్త:** మండలంలో సోమవారం నుంచి 20వ తేదీ వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు తెలిఏపారు. ఇందులో విద్యార్థులకు పుస్తక పఠనం, వివిధ సెమినార్లు, చిత్రలేకనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలూ వైఫల్యమే..

**కడప వైద్యవిభాగం, నవంబరు 13, ప్రభాతవార్త:** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఏపీ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి జకరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఎన్నికలవాగ్దానాలను తుంగలో తొక్కి కక్షసాధింపు రాజకీయాలు, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారన్నారు. రాష్ట్రానికి కావాల్సిన ప్రత్యేక హోదాను సాధించలేదని విమర్శించారు. నిత్యావసర ధరలు విపరీతంగా పెంచారని సామాన్యుడు జీవితం దుర్భరమైందన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఆదాని, అంబానీ లాంటి వారికి రైల్వే, ఎయిర్ ఇండియా, ఓడరేవులు, టెలీకాం తదితర వాటిని ప్రైవేటు వారికి అప్పనంగా అప్పగించారన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా, ప్యాకేజీ అమలు చేలేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్, కదిరి ప్రసాద్, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

## 26న బాపట్లలో ముస్లింల ఐక్యవేదిక



**కడప వైద్యవిభాగం, నవంబరు 13, ప్రభాతవార్త:** ఈనెల 26న జరగనున్న ముస్లింల ఐక్యవేదిక ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్ ముస్లింలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయంగా ముస్లింలు అవగాహన కల్పించేందుకు ముస్లిం ఐక్యవేదిక రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ముస్లిం ఐక్యవేదిక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావునా ఈనెల 26న బాపట్లలో జరిగే ఈ సమావేశాన్ని రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్క ముస్లిం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జాపర్, పులి, గౌరవ అధ్యక్షులు జియావుల్ రెహమాన్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కలాం, ముస్లిం ఐక్యవేదిక నాయకులు సలావుద్దీన్, బాజీ, ఖలీల్, సయ్యద్, సయ్యద్ నూర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస వనభోజన మహోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ

**కడప వైద్యవిభాగం, నవంబరు 13, ప్రభాతవార్త:** తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం కార్తీక మాస వనభోజన మహోత్సవ కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను సోమవారం కడప నగరం ఎర్రముక్కపల్లెలో గల శ్రీచౌడేశ్వరదేవి అమ్మవారి ఆలయ ఆవరణలో ఆ సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ అధ్యక్షులు కల్యా సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా నరసింహారావు, ప్రధాన కార్యదర్శి సుంకర రామచంద్రుడు, కోశాధికారి టేకూరి సుదర్శన్, గౌరవాధ్యక్షులు గోవిందు నాగరాజులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ ఏడాది కూడా ఆనవాయితీగా తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని డిసెంబరు 10న రాజంపేట రోడ్డు కనుమలోపల్లి వద్ద గల 108 శివలింగాల మహా శివలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు పి.బాలచౌడన్న, ఉమ్మడిశెట్టి సుబ్రమణ్యం, గోవిందు వెంకటరమణ, ఉపాధ్యక్షులు బొలిశెట్టి వెంకటస్వామి, బండి కృష్ణయ్య, కొరకూటి వెంకట సుబ్బన్న, కార్యవర్గ సభ్యులు టేకూరి పుష్పాంగద, సుంకర శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు సద్వినియోగం చేసుకోండి



**రామాపురం, నవంబరు 13, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి ఉజ్వల యోజన సభకం ఇండియన్ గ్యాస్ కనెక్షన్లను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ గ్యాస్ యజమాని సీవీ సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని నీలకంఠ్రావుపేటలో సోమవారం ఉజ్వల గ్యాస్ కనెక్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎవరైనా కనెక్షన్ లేని నిరుపేదలుంటే ఉజ్వలన గ్యాస్ కేనెక్షన్ తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ టీడీపీ నాయకుడు నీలకంఠరావుపేట గ్రామ ఉప సర్పంచ్ మహబూబ్ బాషా, రవి, వంశీ, రేష్మ, సబీరీ, ముబినా, తహసిక్, షేక్ రహమతున్నిసా, షహీనా, సర్దార్ నిసా, శ్రావణి, రెడ్డమ్మ, షఫీఉల్లా, తహర్‌వల్లి, మహ్మద్ అలీ, నాదర్‌వల్లీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**చిన్నమండెం, నవంబర్ 13 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నడుచుకుంటూ వస్తున్న కృష్ణయ్య అనే వ్యక్తికి గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. వారి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.. చిన్నర్సుపల్లె గ్రామానికి చెందిన కృష్ణయ్య అనే వ్యక్తి కూలి పనులు ముగించుకొని తహసీల్దార్ కార్యాలయం వద్ద నడుచుకుంటూ వస్తున్నాడన్నారు. రాయచోటి వైపు నుండి ఏపీ04 ఏహెచ్ 5972 నెంబర్ గల ద్విచక్రవాహనంలో రాయచోటికి చెందిన పటాన్ షకీర్‌ఖాన్ అనే వ్యక్తి కృష్ణయ్యను ఢీకొట్టారన్నారు. తీవ్ర గాయాలైన కృష్ణయ్యను రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు



**గాలివీడు, నవంబర్ 13 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమవుతుందని పూలికుంట సర్పంచ పార్ధసారథిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పూలికుంట బోరెడ్డిగారిపల్లెలలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వైకాపా పాలన అస్తవ్యస్తంగా ఉందని దౌర్జన్యాలు అరాచకాలు, భూదందాలు, భూఆక్రమణలు వంటి అన్యాయాలతో సామాన్య ప్రజలు నరకయాతన పడుతున్నారన్నారు. అనంతరం బోడిరెడ్డిగారిపల్లె రెడ్డివారిపల్లె, ఈడిగపల్లె, బండమీదపల్లెలలో ఇంటింటా తిరిగి బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీపై ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ నాగేశ్వరరావు, బూత్ ఇన్‌ఛార్జులు సాయిప్రసాద్‌రెడ్డి, వెంకటరమణ, సుదర్శన్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, మురార్జి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ కొండారెడ్డి, టీడీపీ నాయకులు గోపాల్, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## నేడు దువ్వూరులో జగన్ సీఎం కావాలనే కార్యక్రమం

**దువ్వూరు, నవంబరు 13, ప్రభాతవార్త:** దువ్వూరు మండలంలో సచివాలయం-1లో శుక్రవారం జగన్ మళ్లీ సీఎం కావాలనే కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి, సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి సచివాలయం పరిదిలో ఎంత మందికి ఏ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందో వివరిస్తారన్నారు. గ్రామ సచివాలయ పరిధిలో లబ్ధి పొందిన పథకాల మొత్తాన్ని డిజిటల్ బోర్డులో వివరిస్తామన్నారు. అనంతరం సాయంత్రం ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో మళ్లీ రాష్ట్రానికి జగన్ సీఎం ఎందుకు కావాలి అనే అంశంపై ప్రజలతో చర్చిస్తారని ప్రజలకు మంచి జరిగి ఉంటే సీఎం చేయాలని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం పరిధిలోని ప్రజలు పాల్గొనాలని కోరారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేయండి



**కడప ఎడ్యుకేషన్, నవంబరు 13, ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కడప శాసనసభ్యులు మరకియు ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషాను ఆపస్ నాయకులు కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న విద్యారంగ మరియు ఉపాధ్యాయ సమస్యలను రాష్ట్ర శాసనసభ్యులు ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనే విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్‌కు ప్రత్యామ్నాయం జీపీఎస్ కాదని ఓపీఎస్ మాత్రమేనని అలాగే ఉపాధ్యాయులకు పెనుభారంగా మారిన 117 జీవోను రద్దు చేసి 53 జీవోను కొనసాగించాల్సిందిగా అలాగే చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీ డీఏ, ఏపీజీఎల్ఐ, ప్రావిడెంట్ ఫండ్, సంపాదిత సెలవులు తదితర వాటికి సంబంధించి ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాల్సిందిగా వారు ఉప ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, రాష్ట్ర బాధ్యులు వెంకటరామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, నాగరాజు, శ్రీనివాసులు, జిల్లా మీడియా ఇన్‌ఛార్జి బాలకృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో అన్నీ అక్రమాలే



**కడప ఎడ్యుకేషన్, నవంబరు 13, ప్రభాతవార్త:** ఉమ్మడి కడప జిల్లాలో పాఠశాల విద్యాశాఖ నిబంధనలలో విరుద్ధంగా నిరు ద్యోగుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేస్తూ ఎయిడెడ్ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పోస్టులు భర్తీలో జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో ఎయిడెడ్ పోస్టుల భర్తీ జరిగితే ప్రతిభ గల నిరుద్యోగులకు అవకాశం జరుగు తుందని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాక కార్యదర్శి అంకన్న జిల్లా కలెక్టరును కోరారు. ఎయిడెడ్ పాఠశాలలో పోస్టులు భర్తీ చేస్తున్న సందర్భంగా ఇదే అదునుగా భావించిన ఎయిడెడ్ పాఠశాలలకు చెందిన కరస్పాండె ంట్లు నిరుద్యోగుల నుంచి కోట్లాది రూపాయలు డబ్బులు వసూలు చేశారని ప్రస్తుతం ఈనెలలో పోస్టుల భర్తీ అవుతున్నాయని ప్రతిభ గల వారికి కాకుండా తమకు నచ్చిన వారికి డబ్బులు ఇచ్చిన వారికి పోస్టులు భర్తీ చేస్తున్నారని ఒక్కో పోస్టు రూ.40లక్షలు నుంచి రూ.70లక్షల వరకు పడుతోందని ఈ పోస్టులో భర్తీలో విద్యాశాఖాధికారులు కూడా తమ క్యాడర్ ప్రకారం బహిరంగంగానే తమ శాఖను బట్టి విద్యాశాఖాధికారులు డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ అన్నమయ్య జిల్ల నాయకుడు స్వరూప్ తేజ, పీడీఎస్‌యూ నగర అధ్యక్ష కార్యదర్శులు గణేష్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ఎస్పీఎస్ ఆసుపత్రి వైద్యులు
## ప్రతి బుధవారం ఉచిత షుగర్ పరీక్షలతోపాటు అల్పాహారం

**వైద్యులు మహమ్మద్ వసీమ్, షేక్ సిమ్రాన్**

**పీలేరు, నవంబరు 13 ప్రభాతవార్తః** పీలేరు నియోజకవర్గంలోని కలికిరి లో పేద ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా కార్పోరేట్ వైద్యం,వైద్యశాలలతో పాటు పేదల ఇంటి వద్దకే వైద్యం అందించడానికి ఎస్పీఎస్ ఆసుపత్రి వైద్యులు షేక్ మహమ్మద్ వసీమ్, షేక్ సిమ్రాన్‌లు పేదలను దష్టిలో ఉంచుకుని అన్ని రకాల వైద్యం అందించడానికి అందుబాటులో ఉంటాయన్నారు. పట్టణంలోని టీబీ రోడ్డు ఎంపీడీఓ కార్యాలయం పక్కన నూతనంగా రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ఆసుపత్రి ప్రారంభించినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక మల్టీస్పెషాలిటీ సౌకర్యాలతో కూడిన విదేశీస్థాయి వైద్యనిపుణుల సేవలు ఆధునిక పరికరాలతో సౌకర్యాలు , వసతులు కల్పించి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. షుగరు, బీపీ, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, తీవ్ర జ్వరం, థైరాయిడ్, గుండెవ్యాధులు, ఊపరితిత్తుల వ్యాదులు, దగ్గు, కామెర్లు, పక్షవాతం, ఫైల్స్, హెర్నియా, అపెండిక్సు తదితర వ్యాధులతో పాటు చిన్నపిల్లలు, గర్భిణీలు, దీర్ఘకాలిక రోగులకు అందుబాటులో అతితక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తామన్నారు. ప్రతి బుధవారం ఉచిత షుగర్ ట్రీట్మెంటుతో పాటు టిఫిన్ కూడా అందిస్తామన్నారు. ఆసుపత్రికి రాలేక అవసరం ఉన్న రోగులకు ఇంటి వద్దే వైద్యసహాయ సహకారాలు అందిస్తామన్నారు. రోగులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తన భూమిని తమ సొంత పార్టీ నాయకులే కబ్జా

**పీలేరు, నవంబరు 13 ప్రభాతవార్తః** పీలేరు వైసీపీ పార్టీకి చెందిన కార్యకర్త కాటయ్య భూమిని తమ సొంతపార్టీ నాయకులే కబ్జాకు పాల్పడినట్లు కాటయ్య ఆరోపించారు. వైసీపీ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కార్యక్రమాలకు సేవలందిస్తూ అన్నమయ్య జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులుగా రెండవ సచివాలయం కన్వీనర్‌గా పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్న నాభూమిని తమ సొంత పార్టీ నాయకులు కబ్జా చేయడం బాధాకరమన్నారు. పీలేరు పట్టణ శివారు తిరుపతిరోడ్డు మార్గంలోని సర్వే నెంబరు 1, రెండవ లెటర్‌లో 3, 5 సెంట్ల భూమిని గత 10ఏళ్ల క్రితం కొనుగోలు చేశానని అనారోగ్య సమస్యతో ఇక్కడ లేకపోవడంతో పీలేరు మండలం ముదుపులవేమల గ్రామానికి చెందిన ఎంపీటీసీ చెంగల్‌రాయుడు కబ్జాకు పాల్పడినట్లు ఆరోపించారు. జరిగిన ఘటనపై పార్టీ నాయకులు దష్టికి తీసుకుపోవడంతో అగ్రకులాలకు చెందిన ఎంపీటీసీకి వత్తాసు పలుకుతూ తీవ్ర అన్యాయం చేశారని కన్నీటి పర్యంతమైయ్యారు. భూమికి చెందిన అన్ని పత్రాలు తన వద్ద ఉన్నాయని న్యాయం చేయకపోతే మాకుల సంఘాల ఆధ్వర్యంలో పోరాటం చేస్తానన్నారు. వైకాపా పార్టీలో గిరిజనులపై జరుగుతున్న అన్యాయాన్ని ఎస్టీ కుల సంఘాలు తీవ్రస్థాయిలో ఖండించి విచారం వ్యక్తం చేశారు.

## నందీస్ ఆక్వా వాటర్ ప్లాంటుకు ఐఎస్ఐ గుర్తు కేటాయింపు

**పీలేరు, నవంబరు 13 ప్రభాతవార్తః** నందీస్ ఆక్వా వాటర్ ప్లాంటుకు భారత ప్రభుత్వరంగ సంస్థ నుంచి ఐఎస్ఐ మార్కు కేటాయించడం జరిగిందని నిర్వాహకులు కుప్పం రవిచంద్రారెడ్డి తెలిపారు. సోమవారం పీలేరుమండలంలోని ముదుపులవేముల పంచాయతీలోని పీలేరు-కలకడ జాతీయ రహదారిపక్కన విశాలవంతమైన ప్రాంతంలో ఉన్న నందీస్ ఆక్వా వాటర్ ప్లాంటు నిర్వాహకులు దసరా, దీపావళి సందర్భంగా ఆయుద పూజ చేశారు. వాటర్ ప్లాంటులో దాదాపు 30 మంది కార్మికులు ఉపాది పొందుతున్నారు. సాధారణంగా ఎటువంటి ప్రభుత్వ రంగ సంస్థకు సంబంధించిన లైసెన్సులు లేకుండా పీలేరు పట్టణంలో వాటర్ ప్లాంటులను ఇంటి వద్ద ఉంచుకుని ఐఎస్ఐ మార్కు లేకుండానీటిని పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. ఈనేపథ్యంలో ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించి స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు అందించేందుకు భారత ప్రభుత్వ సంస్థ నుంచి ఐఎస్ఐ మార్కును కేటాయించుకుని జీఎస్టీ కూడా కడుతూ ప్రజలకు అందుబాటులోసరసమైన ధరలకు విక్రయిస్తున్నామని తెలిపారు. తమ వద్ద అర్ధలీటరు, లీటరు, నీళ్ల ప్యాకెట్లు , దుకాణ సముదాయాలు , శుభకార్యాలకు స్వచ్ఛమైన నీటిని అందించడం జరుగు ఒదన్నారు . ఉపాధి పొందుతున్న కార్మికులకు దసరా, దీపావళి సందర్భంగా నూతన దుస్తులు బహుమ తులను కూడా అందజేశామన్నారు. మరెన్ని వివరాలకు 9573385850ను సంప్రదించాలని ఆయన కోరారు. ఫోటోరైటప్ః ఐఎస్ఐ గుర్తింపు కలిగిన నందీస్ ఆక్వా వాటర్ ప్లాంటు(3)

## మండల కమిటీ ఎన్నిక



**గాలివీడు, నవంబర్ 13(ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ మండల వడ్డెర సాధికార సమిత కమిటీ ఎన్నిక ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలో వడ్డెర కులస్తులు అందరూ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వడ్డెరలు అందరూ ఐకమత్యంగా ఉండి మండలంలో తెలుగుదేశం పార్టీ పటిస్టం చేయుటకు అందరూ సహకరించాలన్నారు. మండల కన్వీనర్‌గా బత్తల భాస్కర్, గాలివీడు టౌన్ కన్వీనర్‌గా ఆవులకుంట శ్రీకాంత్, గాలివీడు రూరల్ కన్వీనర్‌గా నాగరాజును ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి రాయచోటి టౌన్ కన్వీనర్ వెంకటశివకుమార్, చిన్నమండెం కన్వీనర్ శ్రీరాములు, జనార్ధన్, నాగేంద్ర, పలువురు వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు విస్మరించిన ముఖ్యమంత్రి జగన్



**మదనపల్లె, నవంబర్ 13 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి ఇచ్చిన మద్యపాన నిషేదం, జాబ్ క్యాలెండర్, పోలవరం ప్రాజెక్టు పూర్తి, రాజదాని నిర్మాణాలు పూర్తిగా విస్మరించారన్నారు. అదే విధంగా వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమానికి అధికారులను ఉపయోగించుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సచివాలయాల్లో పార్టీ కార్యకలాపాలు చేపడుతుండడంపై ఆయన ఏద్దేవా చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కూడా జగన్ పూర్తిగా విఫలం చెందారన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌ను ఎన్నుకొంటే రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి బుద్దిచెప్పి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంంలో నాయకులు నాదేళ్ళ అరుణ్, ప్రతాప్, రామ్మూర్తి, రాజన్న, రెడ్డప్ప, రామచంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని మహిళ ఆత్మహత్య



**మదనపల్లెక్రైం, నవంబర్ 13 ప్రభాతవార్త :** ఉరేసుకొని ఓ మహిళ ఆత్మహత్య చేసుకొంది. సోమవారం పట్టణంలో చోటు చేసుకొంది. పట్టణంలోని అయోధ్యనగర్‌కు చెందిన నీలకంఠారెడ్డి భార్య మౌనిక(25) ఇంటిలో ప్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొంది. గమనించిన స్థానికులు ఉరితాడు తొలగించగనా అప్పటికే మృతి చెందింది. అనంతరం రెండవ పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి ఆరా తీశారు. కుటుంబసమస్యలపై భార్యభర్తలు ఘర్షణ పడినట్లు సమాచారం. దీంతో మనస్థాపంకు గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. మౌనిక మృతితో ఇద్దరు పిల్లలు అనాధలయ్యారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం



**మదనపల్లెక్రైం, నవంబర్ 13 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. ఈ సంఘటన శనివారం రాత్రి మదనపల్లెలో జరిగింది. ఒడిశా రాష్ట్రానికి చెందిన అజయ్‌రెడ్డి(25) కొద్దిరోజుల క్రితం ఉపాధి నిమిత్తం మదనపల్లెకు వచ్చాడు. పట్టణంలో ఓ ఇంటిలో అద్దెకు తీసుకొని కూలి పనులతో జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపద్యంలో శనివారం రాత్రి ద్విచక్రవాహనంలో పుంగనూరురోడ్డు నుంచి మదనపల్లెకు వస్తుండగా దారిలో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో యువకుని తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. స్థానికులు పోలీసులు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలాన్నిపరిశీలించి ఆరా తీశారు. సెల్‌పోన్ ఆదారంగా మృతుడు ఒడిశా వాసిగా నిర్ధారణ చేశారు. అనంతరం పోస్టుమర్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మాకో న్యాయం...మీకో న్యాయమా..




**ములకలచెరువు, నవంబర్ 13 ప్రభాతవార్త :** సామాజిక సాధికార బస్సు యాత్ర కోసం వైకాపా నాయకులు, కార్యకర్తలు ములకలచెరువులో ఈనెల 10న జాతీయ రహదారిని దిగ్బందం చేసి ప్రజలను అష్టకష్టాలకు గురిచేయడం సరికాదని బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అధినేత చంద్రబాబు గతంలో సాగునీటి ప్రాజెక్టుల పరిశీలనకు వచ్చినపుడు ములకలచెరువులో ఐదు నిమిషాల పాటు రహదారిపై వాహనాన్ని ఆపితే మాజీ సిఎం అన్న గౌరవం లేకుండా పోలీసులు కేసు నమోదు చేశారని గుర్తు చేశారు. ఇదే చోట వైకాపా నాయకులు బస్సు యాత్రపేరిట సభను నిర్వహించి ఐదుగంటలప ఆటు ట్రాఫిక్ స్థంభింప చేసి ప్రజలకు నరకం చూపిస్తే పోలీసులు ఏం చేశారని ప్రశ్నించారు. అధికార పార్టీకో న్యాయం ప్రతిపక్ష పార్టీకి మరోక న్యాయంగా పోలీసులు, ప్రభుత్వ వ్యవహరించే చట్టాలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. బస్సు యాత్ర సందర్భంగా నియోజకవర్గంలో తమ నాయకులను బైండోవర్ చేసి ఇబ్బందికి గురిచేశారని, ఇదేమిటని ప్రశ్నిస్తూ అన్యాయాలకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపా సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా మాజీ మంత్రి అనీల్‌కుమార్‌యాదవ్ ములకలచెరువులో చేసిన వ్యాఖ్యలు సరికాదని, వ్యాఖ్యానించారు. బిసిలను మాట్లాడడం మంచిది కాదని హితువు పలికారు. తెదేపా బిసినాయకులు అడ్డం వస్తే తొక్కుకుంటా పోతామని చెప్పడం సరికాదన్నారు. బిసిలే ముమ్మల్ని రాబోయే రోజుల్లో తొక్కేస్తారని ఈ సంగతి గుర్తు పెట్టుకోవాలని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, జి.రమణ, నరసింహారెడ్డి, బజంత్రి రామాంజులు, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గజ్జలవాండ్లపల్లెలో మంచినీటి సమస్య పరిష్కారం



**కలికిరి, నవంబరు 13, ప్రభాతవార్త:** మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ కొత్త గజ్జలవాండ్లపల్లెలో సోమవారం స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ చొరవతో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యింది. గ్రామంలోని రక్షిత మంచినీటి బోరు మోటారు మరమ్మతులకు గురైంది. దీంతో స్థానికులు సర్పంచ్‌కు సమాచారం అందించడంతో వెంటనే స్పందించి మోటారు మరమ్మతులు చేయించి అమర్చడంతో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యింది. దీంతో గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఏ చిన్న సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తేవాలని వెంటనే వాటిని పరిష్కరిస్తానని గ్రామస్థులకు సర్పంచ్ తెలిపారు.

## విద్యుదాఘాతంతో నష్టపోయిన బాధితునికి ఆర్థిక సాయం



**ఓబులవారిపల్లె, నవంబరు 13, ప్రభాత వార్త:** ఓబులవారిపల్లె పంచాయతీలో నివాసమున్న కాసీంసాె హాబ్ ఇల్లు కొద్ది రోజుల క్రితం విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో సామన్లు దగ్ధం కావడంతో రూ.లక్ష ఆస్తి నష్టం వాటిల్లింది. ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానందరెడ్డి ఆయన తనయుడు ముక్కా సాయి వికాస్‌రెడ్డిలు చేతుల మీదుగా ఫౌండేషన్ ద్వారా రూ.లక్ష చెక్కును బాధితునికి అందించి తమ మానవత్వం చాటుకున్నారు. ఈ మేరకు బాధితుడు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రమణ్యంరెడ్డి,మాజీ సర్పంచ్ రవిచంద్రరెడ్డి, సుబ్బారెడ్డి, బొల్లి సాహెబ్ అక్బర్ బాషా, రామచంద్రగౌడ్, వేణుగోపాల్‌రెడ్డి, అరవ శ్రీధర్ తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## నాటు తుపాకీ శ్రీగంధం ముక్కలు పట్టివేత - నలుగురు స్మగ్లర్లు అరెస్ట్



**రామాపురం, నవంబరు 13, ప్రభాతవార్త:** రాయచోటి రేంజ్ పరిధిలో రాయచోటి రేంజర్ ఎస్.స్ఫూర్తి ఆదేశాల మేరకు వంగిమళ్ల సెక్షన్ ఆఫీసర్ జి.భరణికుమార్ ఆధ్వర్యంలో మండలంలోని సరస్వతిపల్లి బీటు నందు ఆదివారం కూంబింగ్ నిర్వహించారు. కొండపై కూంబింగ్ చేస్తూండగా నలుగురు స్మగ్లర్లు రేణిమాకుల గురుగు ప్రదేశంలో శ్రీగంధం ముక్కలను జిగురుతుండగా పట్టుకొని వారి వద్ద 37 కేజీలతో శ్రీగంధం ముక్కలు మరో నాటు తుపాకీని స్వాధీనం చేసుకున్నట్లు సెక్షన్ ఆఫీసర్ భరణికుమార్ తెలిపారు. అరెస్టు అయిన వారిలో రామాపురం మండలం గంగనేరుకు చెందిన మల్లిక రమణ, మల్లిక హరికృష్ణ, గువ్వలచెరువు గ్రామం రెడ్డివారిపల్లెకు చెందిన మల్లిక వీర నాగయ్య, నీలం రవీంద్ర ఉన్నట్లు తెలిపారు. ఈ కూంబింగ్‌లో రెడ్డప్ప, సురభీ, మహబూబ్ బాషా, కార్తీమడుగు బీటు మరియు బేస్ క్యాంప్ ప్రొటక్షన్ వాచర్లు నాగేషు, గురయ్య, జయరాము, రమణ, రెడ్డయ్య, శ్రీను, గోపాల్, శ్రీనివాసులు, సుబ్బాంరెడ్డి, చిన్న రెడ్డయ్య, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు. పట్టుబడిన ముద్దాయిలను జుడిషియల్ కస్టడీ కొరకు ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు లక్కిరెడ్డిపల్లెకు హాజరుపరిచి రాయచోటి సబ్ జైలుకు తరలించినట్లు సెక్షన్ ఆఫీసర్ భరణికుమార్ తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన అమీర్‌బాబు



**కడప వైద్యవిభాగం, నవంబరు 13, ప్రభాతవార్త:** నగరంలోని ఎల్ఐసీ క్వాటర్స్ వెనక భాగంలో హత్యకు గురైన 15వ డివిజన్‌లోని నిరంజన్‌నగర్‌కు సంబంధించిన కడప నగర తెదేపా బీసీ సెల్ అధ్యక్షులు కుప్పలం మల్లికార్జున సమీప బంధువు చిట్వేలు భవానీ శంకర్ చనిపోవడంతో తెదేపా కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు వారి ఇంటికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర టీడీపీ ఉపాధ్యక్షులు, 15వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండా సుబ్బయ్య, కడప నగర బీసీ సెల్ అధ్యక్షులు కుప్పం మల్లికార్జున, కడప నగర మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్, సీనియర్ నాయకులు బాబావి, చాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## వన్‌టౌన్ సీఐగా సి.భాస్కర్‌రెడ్డి

**కడప క్రైం, నవంబరు 13, ప్రభాతవార్త:** కడప వన్‌టౌన్ సీఐగా భాస్కర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి జిల్లా వీఆర్ నుంచి కడపకు బదిలీపై వచ్చారు. గతంలో భాస్కర్‌రెడ్డి వన్‌టౌన్ ఎస్సైగా కూడా సుధీర్ఘకాలం పని చేశారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్వీ నాగరాజును అనంతపురం జిల్లా కల్యాణదుర్గం బదిలీ చేశారు. ఈ మేరకు బాధ్యతలు స్వీకరించిన భాస్కర్‌రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండి శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.

## 5ఆర్‌జెపి - పారిశుద్ధ్య కార్మికుని కుటుంబానికి ఆర్థికసాయం అందించిన గంటా నరహరి

**రాజంపేట అర్బన్, నవంబరు 13 ప్రభాతవార్త :** విద్యుత్‌షాక్‌తో దుర్మరణం చెందిన మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు చేవూరి శ్రీనివాసులు కుటుంబానికి తెలుగుదేశంపార్టీ నేత గంటా నరహరి తక్షణ సాయం కింద 20 వేల ఆర్థికసాయాన్ని అందించారు. మృతుని ఇంటివద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని చిన్నకుమారుడికి చదివించే బాధ్యతను తాము చూసుకుంటామని హామీ ఇచ్చారు. అందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ నిర్లక్ష్యమే పారిశుధ్య కార్మికుడిని బలిగొందని విమర్శించారు. ఇకనైనా ట్రాన్స్‌కో ట్రాన్స్‌ఫార్మర్‌లకు కంచె ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామీణ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్యానాయుడు, నాగమునిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం



**రాజంపేట అర్బన్, నవంబరు 13 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని తెలుగుదేశంపార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు ధ్వజమెత్తారు. సోమవారం నూనెవారిపల్లె రోడ్డులో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుదాఘాతానికి గురై దుర్మరణం చెందిన పారిశుధ్య కార్మికుడు శ్రీను కుటుంబ సభ్యులను జగన్‌మోహన్‌రాజు పరామర్శించారు. దుర్ఘటన ఎలా జరిగిందో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ డిస్కం సంస్థలు ప్రజల నుంచి కరెంటు ఛార్జిల పేరుతో దోచుకుంటుందని, రాష్ట్ర ప్రభుత్వం అందుకు వంతపాడుతుందని మండిపడ్డారు. కరెంటు ఛార్జిలు దోపిడీ చేస్తూ ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత కాదా అని ప్రశ్నించారు. రోడ్ల పక్కనే ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేసి రక్షణగా కంచెలు ఏర్పాటు చేయకపోవడం నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నించారు. విద్యా సంస్థలు, ఆలయాలు, గృహ సముదాయాల పక్కనే ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేస్తూ కంచె ఏర్పాటు చేయకపోతే ఎలా అని ప్రశ్నించారు. తాజాగా రాజంపేట మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు శ్రీను దుర్మరణానికి కారణం ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె లేకపోవడమేనని గుర్తు చేశారు. ఇకనైనా కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్‌లను గుర్తించి రక్షణ ఏర్పాట్లు చేయాలని లేదంటే తెలుగుదేశంపార్టీ ఆందోళన చేపడుతోందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రమణ్యంనాయుడు, బండారు బాలయ్య, విజయ్‌కుమార్, సుధాకర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## లాభార్జనే లక్ష్యంగా టపాసుల వ్యాపారం

**చిట్వేలి, నవంబరు 13 ప్రభాతవార్త :** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి



పండుగ రోజున చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రతిఒక్కరూ తమ గుమ్మం ముందు దీపాలతో పాటు టపాసులను కాల్చడం ఆనవాయితి. పిల్లలు ఉన్న ఇంటిలో ఇక చెప్పాల్సిన అవసరం లేదు. కాగా పెట్టిన పెట్టుబడికి నాలుగింతలు ఆదాయం నాలుగు రోజుల్లో పొందాలన్న లక్ష్యంతో, లాభార్జనే ధ్యేయంగా అధికారులకు చేతులు తడిపి అనుమతులు తెచ్చుకుని తమ వ్యాపారాన్ని నాలుగురోజుల పాటు ఎలాంటి అడ్డంకులు లేకుండా కొనసాగిస్తున్నారు టపాసులు వ్యాపారులు. కొనుగోలు చేసినా, అమ్ముతున్నా టపాసులకు ఎలాంటి రసీదులు ఇవ్వక చిత్తు పేపర్‌పై బిల్లులు వేస్తూ వేలకు వేలు ముక్కుపిండి వసూలు చేస్తున్నారు టపాసుల వ్యాపారులు. కొనలేక కొందరు పిల్లల మారాంతో ఏమి చేయలేక మరికొందరు టపాసులను కొనుగోలు చేస్తున్నారు. అనుమతులు ఇవ్వడమే తప్ప ధరలు నియంత్రణలో మా ప్రమేయం లేదంటూ అధికారులు నిమ్మకుంటున్నారన్న విమర్శలు చిట్వేలి మండల వ్యాప్తంగా వినపడుతున్నాయి. కాగా మిగిలిన టపాసులను ఏం చేస్తున్నారు? ఎక్కడ దాస్తున్నారు? పరిసర ప్రాంతాలవారికి భద్రత ఉందా? అన్న ప్రశ్నలు అధికారుల్లో లేకపోవడం వారికి అందుతున్న ముడుపులే కారణం అన్న మాటలు ప్రజల్లో జోరుగా వినపడుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి అందరికీ అవసరమైన టపాసుల ధరలను పట్టికరూపంలో పొందుపరిచి అమ్మేవిధంగా తగుచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## 8 ట్రాక్టర్లు వరి గడ్డి దగ్ధం- రూ.లక్ష నష్టం



**రాయచోటి, నవంబరు 13, ప్రభాతవార్త:** దీపావళి పండగ సందర్భంగా పటాకుల మిరగల్లు పడి పశుగ్రాసం వరి గడ్డి దగ్గమైన సంఘటన అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం కొత్తపేట రామాపురం ధర్మారెడ్డివీధి నందు చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో హుటాహుటిన మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. గేదెలకు కావాల్సిన పశుగ్రాసాన్ని సుమారు రూ.లక్ష వెచ్చించి 8 లోడ్లు కొనుగోలు చేసుకొని తన నివాసం వద్ద ఒక వామిగా ఏర్పాటు చేసుకున్నారు. అయితే పటాకులు పేలడంతో వరిగడ్డి దగ్దమైంది. సుమారు రూ.లక్ష పశుగ్రాసం నష్టం వాటిల్లినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

## రోడ్డు మధ్యలో కారు.. రాకపోకలకు అంతరాయం



**రాయచోటి, నవంబరు 13, ప్రభాతవార్త:** ఓ దుకాణం ఎదుట అడ్డంగా కారు పెట్టి ఎంతసేపటికీ రాకఏపోవడంతో ఆ కారును నడిరోడ్డుపైకి తోయడంతో సుమారు ఒక గంట వరకు వాహనరాకపోకలకు అంతరాయం ఏర్పడిన సంఘటన పట్టణంలోని ఎస్ఎన్ కాలనీ గున్నికుంట్ల రోడ్డు ప్రధాన రోడ్డుపై చోటు చేసుకుందది. నెల్లూరు జిల్లాకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పట్టణంలో ఎస్ఎన్ కాలనీలో తన అత్తగారి ఇంటికి ఆదివారం రాత్రి రావడం జరిగింది. తన అత్తగారి ఇంటికి కారు పోయే సౌకర్యం లేకపోవడంతో సమీపంలోని ఓ దుకాణం ఎదుట పార్కింగ్ చేశాడు. షాపు యజమాని తన గుమస్తాలతో కలిసి నడిరోడ్డుపైకి తోయడంతో వాహనదారులతో పాటు పదాచారులు రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. వెంటనే కారును కారు యజమానితో పాటు షాపు యజమానిని ట్రాఫిక్ కార్యాలయానికి తీసుకెళ్లారు. వారిని మందలించి పంపించినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

## ఇళ్ల పట్టాల కోసం ఎదురుచూపులు - 90 రోజుల పట్టాలకు దిక్కులేదు



**రాయచోటి, నవంబరు 13, ప్రభాతవార్త:** పేదలకు ఇళ్ల పట్టాల పేరుతో ప్రభుత్వం మరో నయవంచనకు దిగుతోంది. 90 రోజుల పట్టాలకు దిక్కు లేకుండా చేసింది. అన్నమయ్య జిల్లాలో ఇళ్ల పట్టాలకు అర్హులుగా గుర్తించిన క్రమంలో ఇంకా మిగిలిపోయిన వారి కోసం అంటూ ప్రభుత్వం 90 రోజుల పట్టాలకు శ్రీకారం చుట్టింది. మూడు నెలల పాటు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి వారికి కూడా పట్టాలిచ్చేందుకు శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం జిల్లాలో 90 రోజుల కింద వచ్చిన దరఖాస్తులువేల సంఖ్యలో ఉన్నాయి. ఇవన్నీ కాగితాల్లో కనిపిస్తున్నాయి తప్ప మూడు నెలలైనా ఒక్కరికి పట్టా ఇచ్చింది లేదు. ఎన్నికలకు ముందు ఎలా..?త్వరలో ఎన్నికల ప్రక్రియ మొదలవుతున్న నేపథ్యంలో అధికారులు ఎన్నికల విధుల్లో ఉండడం జరుగుతుంది. దీంతో భూసేకరణ అంటే కష్టంతో కూడుకున్న వ్యవహారం అని సంబంధిత అధికారి ఒకరు పేర్కొంటున్నారు. 90 రోజుల్లో ఇంటి పట్టాలకు సంబంధించిన దరఖాస్తులు వీఆర్ఓ లాగిన్‌లో అనుమతి లభించాక తహసీల్దారు వద్దకు వెళ్తుందది. అక్కడ నుంచి ఆర్డీవో వద్దకు వెళ్తుంది. ఆర్డీవో లాగిన్లు అనుమతి లభించాక జేసీ లాగిన్ వెళ్తుంది. అక్కడ అప్రూవయ్యాక దరఖాస్తుదారుడికి సమాచారం వెళ్తుంది. 90 రోజుల్లో పట్టా రాకపోవడంతో లబ్ధిదారులు సచివాలయాలు తహసీల్దారు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కొంత సమయం పడుతుందని భూములను సేకరించాల్సి ఉందని అది జరిగాక పట్టాలు ఇవ్వడం జరుగుతుందని రెవెన్యూ అధికారులు తెలియజేస్తున్నారు.

## పునరావాస రోడ్లు నాసిరకం



**ఓబులవారిపల్లె, నవంబరు 13, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట ఏపీఎండీసీ పరిధిలో ఉన్న పునరావాస నాలుగు గ్రామాలకు సంబంధించి జరుగుతున్న పనుల్లో రోడ్లు సైతం నాసిరకంగా ఉన్నాయి. వర్షం కురిస్తే కరిగిపోయే తెల్ల సుద్దరాళ్ల మట్టి రోడ్లకు ఉపయోగిస్తూ కొందరు కాంట్రాక్టర్లు నాసిరకంగా పనులు చేస్తూ తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నాయి. అంతేకాకుండా అన్ని పనుల్లోనూ మంగంపేటలో మాయాజాలం ప్రదర్శిస్తూ గుత్తేదారులకు గుంప గుత్త లాభం ఆమ్యామ్యాలతో సరిపెట్టుతూ కింది స్థాయి నుంచి పై స్థాయి అధికారుల వరకు నాయకులకు కొందరు పాలకులకు కమీషన్లు పర్వం కొనసాగుతున్నట్లు ఎక్కడ చూసినా గుసగుసలు వినిపిస్తున్నాయి. మంగంపేట పునరావాస గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతుంటే అవి కూడా నాసిరకంగా చేస్తున్నారని విమర్శలున్నాయి. అంతేకాకుండా క్లాస్ వన్ కాంట్రాక్టరు ఒక్కరికి సీసీ రోడ్లు అప్పుజెప్పడం టెండర్లు కూడా గోప్యంగా విజయవాడ సీఎండీసీ ఆఫీసులో జరిగి అయిన వారికి ఆకులు, కాని వవారికి కంచాల్లో అన్న చందంగా మమ అనిపంచారని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఈ పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు నాణ్యతా లోపం లేకుండా నాసిరకంగా పనులు చేపట్టకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## సమస్యల సుడిగుండంలో రైల్వేకోడూరు ఆర్టీసీ బస్టాండ్



**ఓబులవారిపల్లె, నవంబరు 13, ప్రభాతవార్త:** రైల్వేకోడూరు ఎనియోజకవర్గం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతోంది. కనీస వసతులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో పాలకులు, రాజకీయ నాయకులు ఆర్టీసీ అధికారులు చొరవ చూపి ఆర్టీసీ బస్టాండు అభివృద్ధికి సహకరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. కాలకృత్యాలు తీర్చుకోవాలన్నా మరుగుదొడ్ల లోకి వెళ్తే దుర్వాసన వెదజల్లుతోందని అపరిశుభ్రంగా ఉంచడంతో వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళల్లో స్త్రీలు నడిచి వెళ్లాలన్నా ఇబ్బందులు ఎదుర్కొనాలల్సి వస్తోంది. బస్టాండు చుట్టుపక్కల ఎక్కడా లైట్లు కూడా లేకపోవడంతో అవస్థలు పడాల్సి వస్తోంది. ప్రభుత్వానికి ఆదాయాన్నిచే ఆర్టీసీ బస్టాండులో ఇన్ని అసౌకర్యాలు ఉండడం ఏమిటని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు శ్రద్ధ వహించి ఆర్టీసీ బస్టాండులో సమస్యలు పరిష్కరించాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.